తెలంగాణ ప్రభుత్వం

# సమాచార పౌర సంబంధాల శాఖ

## డిమాండ్ - XIX

## బడ్జెట్ ఫలితాల వివరణ

## 2017-18

కల్వకుంట్ల చంద్రశేఖరరావు

ముఖ్యమంత్రి

# విషయసూచిక


| క్ర.సం. | విషయము | పేజీల సంఖ్య |
|---|---|---|
| 1. | కార్యనిర్వహణ సారాంశం | 3 |
| 2. | 1వ అధ్యాయం - ఉపోద్ఘాతం | 4-15 |
| 3. | 2వ అధ్యాయం - బడ్జెట్ అంచనాల వివరణ | 16-17 |
| 4. | 3వ అధ్యాయం - సంస్కరణలు, నూతన విధాన చర్యలు | 18-19 |
| 5. | 4వ అధ్యాయం - గత కార్యనిర్వహణ సమీక్ష | 20-26 |
| 6. | 5వ అధ్యాయం - ఆర్థిక సమీక్ష | 27 |
| 7. | 6వ అధ్యాయం - పరిపాలనా నియంత్రణలోని చట్టబద్ధ, స్వయం ప్రతిపత్తి గల సంస్థల నిర్వహణ సమీక్ష | 28-32 |

# కార్యనిర్వహణ సారాంశం

ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించి ప్రజలకు తెలియజేసే ప్రధాన లక్ష్యంతో సమాచార, పౌర సంబంధాల శాఖ పని చేస్తోంది. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై ప్రభుత్వ ప్రణాళికలు, విధానాలు, వాటి అమలుతీరు, ఆయా వర్గాల కోసం ఉద్దేశించిన పథకాల వివరాల గురించి వివిధ మాధ్యమాల ద్వారా తగిన ప్రాచుర్యంతో అవగాహన కల్పిస్తూ – ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా సమాచార, పౌర సంబంధాల శాఖ ఒక కీలక బాధ్యతను నిర్వర్తిస్తుంది.

సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సమాచార, ప్రసార మాధ్యమాలు ఎంతగానో దోహదం చేస్తాయి. ఈ మాధ్యమాల ద్వారా ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను ప్రజలకు తెలియజేయడమే కాకుండా ఆయా విధానాలు, పథకాల అమలు తీరుపై ప్రజల స్పందన (ఫీడ్‌బ్యాక్) ప్రభుత్వానికి తెలియజేయడమనే రెండు గురుతర లక్ష్యాలతో సమాచార, పౌర సంబంధాల శాఖ పని చేస్తోంది.

# 1వ అధ్యాయం

## ఉపోద్ఘాతం

**గౌరవ అధ్యక్షా!**

2017–18 ఆర్థిక సంవత్సరానికి సమాచార, పౌర సంబంధాల శాఖ పద్దు **XIX** క్రింద **342,75,18,000** రూపాయల డిమాండును ప్రతిపాదించడానికి దయతో అనుమతించ కోరుతున్నాను.

**పరిచయం**

**ఉద్దేశ్యాలు**

సమాచారం, ప్రచారం, పౌర సంబంధాలే ప్రధాన లక్ష్యంగా సమాచార, పౌర సంబంధాల శాఖ పని చేస్తోంది. వివిధ మాధ్యమాలను సమర్ధవంతంగా వినియోగించుకుని తద్వారా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా నిలిచి ప్రభుత్వం చేపట్టే వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రణాళికలు, విధానాలను అన్ని వర్గాల ప్రజలకు తెలియజేసి వారిలో చైతన్యం పెంపొందించడానికి సమాచార, పౌర సంబంధాల శాఖ కృషి చేస్తోంది.

**విధానం**

**సమాచార వ్యాప్తి**

సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రధాన ఉద్దేశ్యాలు రెండు. ఒక వంక ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలను ప్రజలకు తెలియపరచడం, మరో వంక ప్రభుత్వం చేపట్టే వివిధ కార్యక్రమాలు, వాటి అమలుతీరుకు సంబంధించి ప్రజా స్పందనను ప్రభుత్వానికి తెలియ జేయడం. సామాజిక అభివృద్ధి ప్రక్రియలో సమాచార వ్యాప్తికి ఎంతో ప్రాధాన్యత ఉన్న దృష్ట్యా సమాచార శాఖ వివిధ ప్రచార పద్ధతుల ద్వారా సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నది.

**విధులు**

సమాచార, పౌర సంబంధాల శాఖ కీలకమైన ఈ క్రింది విధులను నిర్వర్తిస్తున్నది.

1. ప్రజా బాహుళ్యానికి చేరువైన సమాచార వ్యవస్థల ద్వారా ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారాన్ని సమాచార శాఖ నిర్వహిస్తున్నది. పత్రికలు, రేడియో, దూరదర్శన్, ఫిల్మ్స్ డివిజన్, డైరెక్టరేట్ ఆఫ్ ఆడియో విజువల్ పబ్లిసిటీ, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, వార్తా సంస్థలు, ప్రయివేటు టెలివిజన్ ఛానల్స్, కేబుల్ ఛానల్స్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ మీడియా, సమాచార శాఖలోని ఎలక్ట్రానిక్

వార్తా సేకరణ విభాగం, తదితర సంస్థలతో సమన్వయం ఏర్పరచుకొని తన కార్యకలాపాలను బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నది. పాత్రికేయ బృందాల పర్యటనలు నిర్వహించడం, ప్రకటనలు జారీచేయడం, ఫొటో ఎగ్జిబిషన్‌ల నిర్వహణ, గేయ, నాటక ప్రదర్శనలు, వార్తా పత్రికలకు ఫొటో సర్వీసులు, చలనచిత్ర ప్రదర్శనల నిర్వహణ, మొదలైన కార్యక్రమాలతో పాటు 'తెలంగాణ' మాసపత్రికను ఇతర ప్రచురణలను వెలువరిస్తోంది. అలాగే, మీడియా ఇన్ఫర్మేషన్ మానిటరింగ్ మరియు అనాలసిస్ సిస్టమ్, సిబ్బందికి శిక్షణ, సామాజిక రేడియో, టెలివిజన్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు, దృశ్య శ్రవణ పరికరాలు, ఎలక్ట్రానిక్ న్యూస్ రికార్డింగ్, విశ్లేషణ, కంప్యూటర్లు, వెబ్‌సైట్ల వంటి ఐ.టి. సర్వీసుల నిర్వహణ తదితర విధులను కూడా సమాచార శాఖ నిర్వర్తిస్తోంది.

2. కొత్తగా రూపొందించిన పథకాలకు సరియైన ప్రచారం కల్పించి ప్రజలకు చేరువయ్యేలా చూడటం, ప్రభుత్వం అందజేస్తున్న సేవలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు తెలియపరచడం.

## శాఖ వ్యవస్థీకృత స్వరూపం

### కమీషనరేట్

సమాచార శాఖ కమీషనర్ సారథ్యంలో పనిచేస్తున్నది. కమీషనర్‌కు సహాయకులుగా సంచాలకులు, అదనపు సంచాలకులు, సంయుక్త సంచాలకులు, ప్రధాన సమాచార ఇంజనీరు, ప్రాంతీయ ఇన్ఫర్మేషన్ ఇంజనీరు, ఉప సంచాలకులు, సహాయ సంచాలకులు, ఎడిటర్లు, స్క్రిప్టు రైటర్లు, పౌర సంబంధాల అధికారులు (పి.ఆర్.ఓ.లు), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్లు, ట్రెజరీ మరియు అకౌంట్స్ శాఖ నుండి అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ అకౌంట్స్ అధికారి, సహాయక సిబ్బంది రాష్ట్ర కార్యాలయంలో ఉంటారు.

### మీడియా మరియు పబ్లిసిటీ సెల్ (ప్రచార విభాగం)

సమాచార శాఖ సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా పబ్లిసిటీ సెల్ ఉప సంచాలకుల పర్యవేక్షణలో పనిచేస్తున్నది. సహాయక సిబ్బంది ఉంటారు. ముఖ్యమంత్రి, మంత్రులు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన కార్యదర్శులు ఏర్పాటుచేసే విలేకరుల సమావేశాల నిర్వహణ బాధ్యతను ప్రచార విభాగం చేపడుతుంది. అలాగే, ప్రభుత్వపరంగా జరిగే కార్యక్రమాలకు సంబంధించిన మీడియా కవరేజి బాధ్యతలను కూడా ఈ విభాగం నిర్వహిస్తున్నది.

## న్యూఢిల్లీలోని రాష్ట్ర సమాచార కేంద్రం (స్టేట్ ఇన్ఫర్మేషన్ సెంటర్)

తెలంగాణ రాష్ట్ర సమాచార కేంద్రం న్యూఢిల్లీ లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలను వివిధ వర్గాల ప్రజలు ఉపయోగించుకోవడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వ సమాచారాన్ని జాతీయ, అంతర్జాతీయ మీడియాకు అందించడం ఈ కేంద్రం ప్రధాన విధి. సిబ్బంది సహకారంతో స్పెషల్ ఆఫీసర్ ఈ కేంద్ర నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తారు. మీడియాకు అవసరమైన సమాచారాన్ని, పూర్వాపరాలను, ఈ కేంద్రం ఎప్పటికప్పుడు అందజేస్తున్నది. దేశ రాజధానిని అత్యంత ప్రముఖులు సందర్శించిన సమయాలలో రాష్ట్ర ప్రతిష్టను మరింత ఇనుమడింపజేసే విధంగా జాతీయ, అంతర్జాతీయ మీడియా వారితో సమావేశాలు ఏర్పాటు చేయడం కూడా ఈ సమాచార కేంద్రం మరో విధి. ఇటువంటి సందర్భాలలో వీడియో చిత్రీకరణ, ఫొటోలు తీయడం, వాటిని అవసరమైన వివరాలతో మీడియాకు అందజేసే బాధ్యతలను కూడా ఈ కేంద్రం నిర్వహిస్తోంది. తెలంగాణ భవన్‌ను సందర్శించే ప్రజానీకం ప్రయోజనార్థం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై క్రమం తప్పకుండా ఫోటో ప్రదర్శనను కూడా ఈ సమాచార కేంద్రం నిర్వహిస్తున్నది. వివిధ పత్రికలు, టి.వి. ఛానల్స్‌కు చెందిన మీడియా వారి సౌకర్యార్థం ఈ సమాచార కేంద్రంలో అవసరమైన టి.వి., ఇంటర్‌నెట్, టెలిఫోన్ వంటి సదుపాయాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. తగిన సిబ్బందితో కూడిన తెలంగాణ సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నది.

## ఫీల్డ్ యూనిట్స్ (క్షేత్ర విభాగాలు)

ఈ శాఖకు హైదరాబాద్, వరంగల్‌లలో రెండు ప్రాంతీయ కార్యాలయాలున్నాయి. ఇవి రీజనల్ జాయింట్ డైరెక్టర్ల ఆధ్వర్యంలో, సహాయక సిబ్బందితో పనిచేస్తున్నాయి. జోన్ 5,6, కు చెందిన ఈ రీజనల్ జాయింట్ డైరెక్టర్లు 31 జిల్లాల్లోని జిల్లా ప్రజా సంబంధాల అధికారులు, వరంగల్‌లోని రాష్ట్ర సమాచార కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంటారు.

ఈ శాఖకు చెందిన ఇన్ఫర్‌మేషన్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన ఫీల్డ్ యూనిట్లకు హైదరాబాద్‌లో రీజనల్ కార్యాలయం ఉంది. ఈ కార్యాలయం అధిపతిగా ఉన్న 5, 6, జోన్ల రీజనల్ ఇన్ఫర్‌మేషన్ ఇంజనీరు 31 జిల్లాల్లోని దృశ్యశ్రవణ ఇంజనీరింగ్ విభాగాల కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు.

ఇదిగాక తెలంగాణ వ్యాప్తంగా టివి, వీడియో కవరేజ్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌లకు ఇంచార్జిగా కమీషనరేట్‌లో మరో రీజనల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఉంటారు.

## గిరిజన ప్రాంతాలలో ప్రత్యేక ప్రచార విభాగాలు

అదనపు ప్రజా సంబంధాల అధికారుల ఆధ్వర్యంలో పనిచేసే రెండు ప్రత్యేక ప్రచార విభాగాలు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) ప్రధాన కేంద్రాలైన గిరిజన ప్రాంతాలలో పనిచేస్తున్నాయి. అవి భద్రాచలం (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), ఉట్నూరు (ఆదిలాబాద్ జిల్లా) లలో ఉన్నాయి.

## మీడియా రిలేషన్స్

**ఎ. ఆరోగ్య భద్రతా కార్డులు (హెల్త్ కార్డులు)**

తెలంగాణలోని వర్కింగ్ జర్నలిస్టులు, రిటైర్డ్ జర్నలిస్టుల సమగ్ర ఆరోగ్య భద్రతకు 'వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్య పథకం'ను రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తోంది. దీనికి సంబంధించి 2015 జూలై 22న జివోఎంఎస్ 64 ద్వారా వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ (ఎ2) శాఖ ఈ పథకం అమలుకు సంబంధించి ఆదేశిక సూత్రాలను జారీ చేసింది.

రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా జర్నలిస్టులకు రాష్ట్రంలోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులలో నగదు రహిత వైద్య చికిత్స అందుబాటులో ఉంటుంది. గతంలో జర్నలిస్టుల నుంచి కొంత మొత్తం తీసుకుని మెడిక్లెయిమ్ పాలసీని అమలు పరిచేవారు. ఈ విధంగా నగదు రహితంగా జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కల్పించడం ఇదే ప్రథమం.

వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్య పథకం కింద జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు కూడా ఉచిత వైద్యం అందించడం జరుగుతోంది. జర్నలిస్టు తల్లిదండ్రులు, భార్య, మహిళా జర్నలిస్టుల భర్త, వారిపై ఆధారపడిన పిల్లలు, లేదా దత్తత తీసుకున్న పిల్లలు ఈ స్కీం కింద వైద్య చికిత్సకు అర్హులు.

25 సంవత్సరాలలోపు వయస్సుకలిగి నిరుద్యోగులుగా ఉన్న కుమారులు, అంగవైకల్యం కారణంగా ఉద్యోగం చేయలేనివారు, నిరుద్యోగులైన కుమార్తెలు, వివాహంకానివారు, వితంతువులు, వికలాంగులైనవారు, తమ జీవనభృతికి జర్నలిస్టుపై ఆధారపడి జీవిస్తున్న తల్లిదండ్రులు ఈ పథకం కింద ఉచిత వైద్యచికిత్స పొందవచ్చు.

ప్రస్తుతం ఉన్న నెట్‌వర్క్ ఆస్పత్రులు, ఇప్పటికే ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టు కింద ఉద్యోగుల ఆరోగ్యపథకంలో చేరిన ఆస్పత్రులలో వర్కింగ్ మరియు రిటైర్డ్ జర్నలిస్టుల ఆరోగ్య పథకం వర్తిస్తుంది. ఇటీవల కొన్ని మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు కూడా ఈ స్కీంలో చేరి జర్నలిస్టులకు నగదురహిత వైద్యసేవలు అందిస్తున్నాయి.

ఇవికాక ప్రత్యేకంగా జర్నలిస్టులు, ప్రభుత్వ ఉద్యోగుల కోసం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో మరియు వనస్థలిపురంలో రెండు వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సెంటర్లలో అన్ని రకాల ప్రాథమిక పరీక్షలు చేసి, మందులను ఉచితంగా అందించడం జరుగుతోంది. ఇవి రెఫరల్ సెంటర్‌గా కూడా పనిచేస్తూ అవసరమైనవారిని ప్రత్యేక చికిత్స అందించే ఆస్పత్రులకు సిఫార్సు చేస్తారు.

ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వర్కింగ్ జర్నలిస్టులకు ఆరోగ్యకార్డులు జారీ చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తర్వాత అక్రిడిటేషన్ కలిగివున్న, లేని జర్నలిస్టుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఫలితంగా మొత్తం 20,363 మంది జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు జారీ చేయడం జరిగింది. అర్హత కలిగిన మరింత మందికి కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోంది.

ఈ పథకం కింద ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఈ పథకంలో చేరిన ఆస్పత్రులలో వైద్య, శస్త్రచికిత్సలకు ఇన్‌పేషంట్‌గా చేర్చుకోవడం జరుగుతుంది. నిర్ణీత ప్యాకేజీల ద్వారా ఒక సంవత్సరం పాటు ఫాలోఅప్ సర్వీసులు కూడా అందించడం జరుగుతుంది.

## బి. జర్నలిస్టులకు సామాజిక భద్రత పథకం

వర్కింగ్ జర్నలిస్టులకోసం రాష్ట్ర ప్రభుత్వం నూతన బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద ఎవరైనా వర్కింగ్ జర్నలిస్టు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 5.00లక్షల బీమా పరిహారం లభిస్తుంది. ఈ బీమాకు సంబంధించి లబ్ధిదారుడు చెల్లించవలసిన ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కలిగివున్న జర్నలిస్టులకు ఈ పథకం వర్తిసుంది.

## సి. మీడియా అక్రిడిటేషన్లు

ప్రభుత్వ సమాచారాన్ని తెలుసుకోవడానికి వీలుగా మీడియా ప్రతినిధులకు ప్రభుత్వం గుర్తింపు కలిగిస్తూ మీడియా అక్రిడిటేషన్లు జారీ చేయటం జరుగుతోంది. రాష్ట్ర అవతరణ అనంతరం తెలంగాణ

ప్రభుత్వం సమగ్ర మీడియా అక్రిడిటేషన్ విధానాన్ని ప్రవేశపెట్టి రాష్ట్రంలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల జారీకి G.O.Ms.No.239, G.A. (I&PR) Dept., Dated 15.7.2016 ద్వారా ఉత్తర్వులు జారీ చేయబడినవి.

అక్రిడిటేషన్ కలిగివున్న జర్నలిస్టులు ప్రభుత్వ సమాచారాన్ని సేకరించడానికి వీలుకలిగించడం కోసం ప్రభుత్వం జిల్లా, రాష్ట్ర స్థాయిలలో అక్రిడిటేషన్ కార్డులను జారీ చేస్తోంది. ఇప్పటి వరకు జిల్లా, రాష్ట్ర స్థాయిలలో 13,087 అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరిగింది. ఇవి 2018 డిసెంబర్ 31 వరకు అమలులో ఉంటాయి. అయితే మరింత మందికి అక్రిడిటేషన్ కార్డులు మంజూరుచేసే కార్యక్రమం కొనసాగుతోంది.

### డి. ఉచిత బస్‌పాస్‌లు

జిల్లా, రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్‌లు కలిగివున్న జర్నలిస్టులు ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి వెళ్ళి సమాచారం సేకరించడానికి వీలుగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ బస్‌పాస్‌లు జారీ చేయడం జరుగుతోంది.

### ఇ. రాయితీపై రైల్వే పాసులు

సమాచార, పౌరసంబంధాల శాఖ జారీ చేసిన అక్రిడిటేషన్‌లు కలిగివున్న జర్నలిస్టులు దేశంలో ఎక్కడికైనా ప్రయాణించడానికి వీలుగా దక్షిణ మధ్య రైల్వే 50శాతం రాయితీ కల్పిస్తూ రైల్వే పాసులు జారీ చేస్తోంది.

### ఎఫ్. వసతి సౌకర్యం

రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కలిగివున్న జర్నలిస్టులకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో రాయితీ ధరలపై వసతిసౌకర్యం కల్పించడం జరుగుతోంది.

### జి. త్రిసభ్య కమిటీ

మజితియా వేతన సంఘం సిఫార్సులు అమలయ్యేలా చూసేందుకు, యాజమాన్యాలు, ఉద్యోగులకు మధ్య వివాదాలు పరిష్కరించేందుకు ప్రభుత్వం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. కార్మికశాఖ కమిషనర్ ఆధ్వర్యంలోని ఈ కమిటీలో మీడియా యాజమాన్యాలు, జర్నలిస్టుల ప్రతినిధులు ఉంటారు.

## మీడియా ఇన్ఫర్మేషన్ మానిటరింగ్ సిస్టం (ఎం.ఐ.ఎం.ఎస్.)

ప్రజాస్వామ్యంలో పత్రికలు కీలకపాత్ర పోషిస్తాయి. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తాయి. దినపత్రికలు ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు

ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తాయి. ప్రభుత్వ పనితీరు, కార్యక్రమాలు, విధానాలపై అభిప్రాయాలను కూడగట్టడానికి వార్తా పత్రికలలో వచ్చే వార్తలు దోహదపడతాయి. వాస్తవానికి ప్రతి ప్రభుత్వం వార్తా పత్రికలలో వచ్చే నివేదికలను పరిగణనలోకి తీసుకొని తన పనితీరును సమీక్షించుకుంటుంది.

ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ కార్యదర్శులు పరిశీలించడానికి వీలుగా ప్రతిరోజు ఉదయం తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ దినపత్రికలలో వచ్చే వార్తల ఆధారంగా సంక్షిప్త సమాచారం రూపొందించి మీడియా ఇన్ఫర్మేషన్ మానిటరింగ్ సిస్టం అందచేస్తున్నది.

ఈ వార్తల క్లిప్పింగ్‌లతో సహా ప్రతిరోజు సంక్షిప్త సమాచార కాపీలను ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి, ప్రధాన కార్యదర్శి, సిఎంవో అధికారులు, సిఐపిఆర్, ఆయా శాఖల ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులకు అందజేయడం జరుగుతోంది. సంబంధిత వార్తలపై వివరణ ఇవ్వడం, చర్యలు తీసుకోవడం, సమాచారం కోసం ఈ సంక్షిప్తసమాచారం దోహద పడుతుంది.

**ఫొటో సర్వీసులు**

ఒకచిత్రం వెయ్యిపదాలతో సమానం. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలపడంలో ఫొటోగ్రఫీ ప్రధాన పాత్ర పోశిస్తోంది. ముఖ్యమంత్రి కార్యాలయం, రాజ్‌భవన్‌లోని కార్యక్రమాలు, ప్రముఖుల పర్యటనలు, ఉత్సవాలు, రాష్ట్ర ప్రభుత్వ శాఖల సమావేశాల ఫొటో కవరేజీని ఈ శాఖలోని ఫొటో విభాగం ఏరోజుకారోజు నిర్వహిస్తోంది. రోజువారీ కార్యక్రమాల ఫోటోలను పత్రికలకు, ఎలక్ట్రానిక్ మీడియాకు అదేరోజు పంపుతోంది. ఈ ఫొటోల ప్రమాణాలు తగిన విధంగా ఉండేందుకు ఈ శాఖలోని క్షేత్రస్థాయి సిబ్బందికి డిజిటల్ కెమెరాలు, ఇతర పరికరాలు సమకూర్చడమైనది. జిల్లాలనుంచి రాష్ట్ర ప్రధాన కేంద్రానికి జాప్యం లేకుండా ఈ–మేయిల్ ద్వారా ఫొటోలు పంపడం జరుగుతోంది.

ఈ శాఖ ఫొటో బ్యాంకును అభివృద్ధి చేస్తోంది. ఇందులో డిజిటలైజ్ చేసిన ముఖ్యమైన ఫొటోలు అన్ని ఉంటాయి. వివిధ తరగతులు, అంశాలు, కార్యక్రమాలవారిగా ఫొటో డాటాను అభివృద్ధి చేయటమే ఈ బ్యాంకు లక్ష్యం.

ఈ శాఖ ఫొటో గ్రాఫర్లు తీసిన ఫొటోలను మీడియా వారు, సంబంధిత ప్రభుత్వ శాఖలు తమ శాఖా పరమైన ప్రచురణలకు, ఛాయాచిత్ర ప్రదర్శనలకు వినియోగించుకోవడం జరుగుతుంది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఈ శాఖ పెద్దఎత్తున నిర్వహిస్తోంది. ప్రతి సంవత్సరం ఆగస్టు 19న ఈ శాఖ ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవం నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా పత్రికా ఫొటోగ్రాఫర్లకు ఫొటోల పోటీలు నిర్వహించడం జరుగుతుంది.

## ప్రకటనలు మరియు దృశ్య శ్రవణ ప్రచారం

ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు, విధానాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించడం ఈ విభాగం లక్ష్యం.

ప్రకటనల లక్ష్యం, విషయాన్ని బట్టి ప్రకటనలను రెండు రకాలుగా రూపొందించి జారీ చేయడం జరుగుతుంది. అవి క్లాసిఫైడ్, డిస్‌ప్లే ప్రకటనలు.

ప్రకటనల ప్రాముఖ్యతను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనల జారీ విధానాన్ని కేంద్రీకృతం చేస్తూ, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ కంపెనీలు విధిగా సమాచార, పౌరసంబంధాల శాఖ ద్వారా మాత్రమే ప్రకటనలు విడుదల చేయాలని జివోఎంఎస్ నం. 52, సాధారణ పరిపాలన (ఐఅండ్‌పిఆర్) శాఖ, తేది : 14-02-2017 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రభుత్వం ముఖ్యమైన కార్యక్రమాలు ప్రారంభించిన సమయాలలో ప్రచారం కోసం ఈ శాఖ డిస్‌ప్లే ప్రకటనలు జారీచేస్తుంటుంది. రాష్ట్ర ప్రభుత్వంలోని ఆయాశాఖల అవసరాలకనుగుణంగా క్లాసిఫైడ్ ప్రకటనలు జారీ చేస్తుంటుంది.

## అవుట్‌డోర్ మీడియా

అవుట్‌డోర్ మీడియా ద్వారా ప్రభుత్వ పథకాల ప్రచారం ప్రభావవంతంగా ఉంటుందని గ్రహించిన సమాచార శాఖ హోర్డింగులు, పిల్లర్ బోర్డులు, బస్‌షెల్టర్స్, బస్ ప్యానెళ్లు, రైళ్ళ వంటివి కూడా విస్తృతంగా ప్రచారానికి ఉపయోగించుకుంటున్నది.

ప్రభుత్వ కార్యక్రమాలపై వివిధ రకాల ప్రచారానికి అవుట్‌డోర్ మీడియాను విజయవంతంగా వినియోగించుకోవడం జరుగుతుంది.

## ప్రదర్శనలు

సామాన్య ప్రజానీకంలో విస్తృతంగా, సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రదర్శనలు ప్రముఖ సాధనం. ప్రదర్శనలు, డిస్‌ప్లేలు నిర్వహించే సమయంలో ఈ శాఖ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల శాఖలతో సమన్వయ కర్తగా వ్యవహరిస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి వివిధ ఉత్సవాలు, పండుగల సందర్భంగా ఈ శాఖ వివిధ పోటో ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నది. ప్రకృతి వైపరిత్యాల సమయంలో జరిగిన నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర, రాష్ట్ర సహాయక కమిటీల పర్యటనల సందర్భంగా కూడా ఈ శాఖ ఛాయాచిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేస్తోంది.

సాధారణ ప్రజానీకానికి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడానికి జిల్లా స్థాయిలో ఫొటో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసేందుకు అన్ని జిల్లాల కార్యాలయాలకు డిస్లే బోర్డులు సమకూర్చడం జరిగింది. ప్రముఖుల పర్యటనల సందర్భంగా కూడా జిల్లాలలో ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతోంది.

2016లో జరిగిన క్రిష్ణా పుష్కరాల సందర్భంగా ముఖ్యమైన పుష్కరఘాట్ల వద్ద మీడియా సెంటర్లను, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్ఈడీ స్క్రీన్లు, ఫోటో ప్రదర్శనలను భారీ ఎత్తున ఏర్పాటు చేయడం జరిగింది.

## సమాచార కేంద్రాలు

వివిధ రంగాలలో ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు, సాధించిన ప్రగతికి సంబంధించిన ఖచ్చితమైన సమాచారాన్ని వివిధ రూపాలలో అవసరమైన వ్యక్తులకు, సంస్థలకు ఒకేచోట అందజేయాలన్న లక్ష్యంతో సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయడమైనది. ఈ సమాచార కేంద్రాలలో రీడింగ్ రూం, రిఫరెన్స్ గ్రంథాలయం, విచారణ కేంద్రం వంటి సదుపాయాలు కల్పించడం జరిగింది. వివిధ ప్రచురణలు, మ్యాప్‌లు, ఛార్టులు, ఫోటోలు, ఇతర దృశ్య ప్రదర్శనల ద్వారా సమాచారాన్ని అందజేయడం జరుగుతున్నది.

రాష్ట్ర సమాచార కేంద్రం హైదరాబాద్‌లోను, ప్రతి జిల్లా కేంద్రంలో సమాచార కేంద్రాలు పనిచేస్తున్నాయి.

ఈ కేంద్రాలను సందర్శించే వారి కోసం మ్యాపులు, ఫొటోలు, వివిధ వార్తా పత్రికలు, పుస్తకాలు, ప్రచార సామాగ్రి అందుబాటులో ఉంటాయి.

## ప్రచురణలు

సమాజంలోని అక్షరాస్యులైన ప్రజలను పుస్తకాలు ఎంతో ప్రభావితం చేస్తాయి. ప్రభుత్వ కొత్త కార్యక్రమాలు, పథకాలను ప్రారంభించిన సందర్భాలలో ఈ శాఖ వివిధ ప్రచురణల ద్వారా ప్రజలకు అవగామన కల్పింస్తోంది. పౌర సంబంధాల శాఖలోని ప్రచురణల విభాగం దీనిని సాధ్యమైనంతగా ఉపయోగించుకోవడం జరుగుతోంది. ఈ శాఖ “తెలంగాణ” మాసపత్రికను ప్రతి నెల క్రమం తప్పకుండా తెలుగు, ఉర్దూ భాషలలో ప్రచురిస్తోంది. అదే విధంగా ఆయా సందర్భాలలో ప్రభుత్వ కార్యకలాపాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి చిన్న చిన్న పుస్తకాలు, కరపత్రాలు, బ్రోచర్లు మొదలైన వాటిని ప్రచురిస్తోది. తెలంగాణ మాస పత్రికను తెలుగులో 10,000 ప్రతులను, ఉర్దూలో 5,000 ప్రతులను ప్రతి నెలా ముద్రించడం జరుగుతున్నది. ఈ ప్రచురణలను రాష్ట్రంలోని గ్రంథాలయాలు, పాఠశాలలు, గ్రామపంచా యితీలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ప్రతినిధులకు, ప్రజాభిప్రాయాలను కూడగట్టేవారికి, పరిపాలన అభివృద్ధి ప్రణాళికలపై పరిశోధనలు జరిపే వారికి ఉచితంగా పంపిణీచేయడం జరుగుతుంది. ఈ శాఖ ప్రచురణలను క్షేత్ర స్థాయిలో ప్రచార వాహనాలు కలిగివున్న సిబ్బందితో రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేయడం జరుగుతోంది.

జిల్లాలలో సాధించిన ప్రగతి, ముఖ్యంగా సమాజంలోని రైతులు, బలహీనవర్గాల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయి అధికారులు ఆయా జిల్లా కలెక్టర్లను సంప్రదించి ప్రచురణలను విడుదల చేస్తున్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా

ప్రభుత్వ పథకాల గురించి ఎలక్ట్రానిక్ మీడియాలో కూడా ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. శాటిలైట్ ఛానెళ్లు, రేడియో ఛానెళ్లు, రైల్వేస్టేషన్లలో, బస్‌స్టేషన్లలో అమర్చిన సి.సి. టీవీల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నది. వివిధ ఏజన్సీలు నిర్మించే ముఖ్యమైన డాక్యుమెంట రీలు, సీరియల్స్‌ను స్పాన్సర్ చేస్తుంది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, తదితర ప్రముఖుల సందర్శనల ను ప్రత్యక్ష ప్రసారం చేయడం జరుగుతుంది. ఫలితంగా ఈ సిగ్నల్స్‌ను వినియోగించుకొని అన్ని ఛానళ్లు ఈ కార్యక్రమాలను ప్రసారంచేయగలుగుతున్నవి.

## సామాజిక వీడియో ప్రచార కార్యక్రమం

అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రసారం చేసే స్థితిలో దూదర్శన్ లేనందున గ్రామీణ ప్రాంతాలలో వీడియో దృశ్య కార్యక్రమాలకు అధికంగా డిమాండు ఉన్నందున ఈ శాఖ సామాజిక వీడియో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. గ్రామీణ ప్రాంతాలలో దీనికి ఎంతో ఆదరణ ఉంటోంది. ఈ పథకం కింద ఈ శాఖ ద్వారా, వివిధ ప్రభుత్వ శాఖలు అందజేసిన కుటుంబ సంక్షేమం వంటి వీడియో కేసెట్లు/డి.వి.డి. లను, టీవీ మాధ్యమం ద్వారా, ఎల్.సి.డి. ప్రొజెక్టర్లతో పెద్ద స్క్రీన్‌లపై ప్రసారం చేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు 10 వీడియో పబ్లిసిటీ వాహనాలు, 2 గ్రామీణ పబ్లిసిటీ వాహనాలు సమకూర్చడం జరిగింది.

## పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ నిర్వహణ

ప్రముఖుల పర్యటనలు జరిపినప్పుడు, జాతీయ ఉత్సవాలకు అధిక సంఖ్యలో ప్రజలు సమావేశమైనప్పుడు ఈ విభాగం 'పబ్లిక్ అడ్రస్ సిస్టమ్' ఏర్పాటు చేస్తున్నది. 2016-17 సంవత్సరంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో, రాజధాని నగరంలో 1,066 (1,501 + 159 ప్రధాన కేంద్రంలో) కార్యక్రమాలకు పి.ఎ. సిస్టమ్ ఏర్పాటు చేయడమైనది.

## వీడియో సర్వీసులు

ప్రముఖులు పాల్గొనే కార్యక్రమాలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు విస్తృతమైన ప్రచారం కల్పించే దిశగా అన్ని జిల్లాలకు డిజిటల్ వీడియో కెమెరాలను సమకూర్చటం జరిగింది. ఈ శాఖకు చెందిన ఇంజనీరింగ్ విభాగం వారు క్షేత్రాధికారుల నుంచి అందిన వీడియో టేపులను ఎడిట్ చేసి, వాటిని దూరదర్శన్‌కు, వివిధ ప్రైవేట్ ఛానెళ్ళకు ప్రసారం కోసం కమీషనర్ కార్యాలయం నుండి పంపడం జరుగుతున్నది. 2016-17 సంవత్సరంలో ఈ శాఖ 2,877 కవరేజీలను వివిధ ఛానెళ్లకు అందించడం జరిగింది.

## సామాజిక టీ.వి. సెట్ల నిర్వహణ

రాష్ట్ర వ్యాప్తంగా 725 సామాజిక టీ.వి. సెట్లను ఈ శాఖ నిర్వహిస్తోంది. వీటిలో 700 టీ.వి. సెట్లు గ్రామ పంచాయతీల్లో, షెడ్యూల్డు కులాలు, తెగల వారు ఎక్కువ సంఖ్యలో నివసించే ఆవాస ప్రాంతాల్లో, 25 ఇతర ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు.

## వెబ్ సైట్

ఈ శాఖ నిర్వహిస్తున్న వెబ్ సైట్ పత్రికలు, టీవీ ఛానెళ్ల వారి వివిధ అవసరాలకు ఉపయోగపడే సమాచారాన్ని అందిస్తోంది. సాధారణ ప్రజలకు కావలసిన వివిధ రకాల సమాచారం కూడా ఈ వెబ్ సైట్‌లో లభిస్తుంది.

## డిజిటల్ మీడియా

బ్రాడ్‌బాండ్ ఇంటర్‌నెట్, మొబైల్ ఇంటర్‌నెట్ వాడకం పెరగటం వల్ల, మన దేశంలో ఇంటర్‌నెట్ వాడకందార్ల సంఖ్య బాగా పెరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో సమాచార పౌరసంబంధాల శాఖ సాంప్రదాయంగా వస్తున్న ప్రింటింగ్, ఎలక్ట్రానిక్, అవుట్‌డోర్ ప్రచారానికి మాత్రమే పరిమితమై పనిచేసేది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించగానే, సమాచారశాఖ డిజిటల్ మీడియా వాడకాన్ని విస్తృతంగా ప్రారంభించింది. ప్రభుత్వ కార్యక్రమాలను, ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ పథకాలను ఈ మీడియా ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు సమాచార శాఖ కృషి చేస్తున్నది.

తెలంగాణ రాష్ట్ర అధికార మాస పత్రికను డిజిటల్ రూపంలో ప్రారంభించింది. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రకటనల రూపంలో విస్తృతంగా ప్రచారం చేయడానికి డిజిటల్ మీడియాను వేదికగా ఉపయోగించాలని సమాచార పౌరసంబంధాల శాఖ యోచిస్తోంది.

# 2వ అధ్యాయం

## బడ్జెట్ అంచనాల వివరణ

**శాఖ పేరు : సమాచార, పౌర సంబంధాల శాఖ**

(రూపాయలు లక్షలలో)

| వరుస సంఖ్య | పథకం/ కార్యక్రమం | ఉద్దేశ్యం/లక్ష్యం | వ్యయం - 2017-18 | | | పరిమాణపరంగా విడుదల చేయదగు మొత్తం/ భౌతిక ఫలం | ఆశించిన ఫలితాలు | ప్రక్రియ వ్యవధి | రిమార్కులు/ నష్ట అంశం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | ఎస్టాబ్లిష్‌మెంట్ | స్కీమ్‌లు | మొత్తం | | | | |
| 1. | పత్రికా ప్రకటనలు, దృశ్య ప్రచారం (ప్రింట్ మీడియా) | సామాన్య ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను వార్తాపత్రికలు, ప్రత్యేక సంచికలలో ప్రకటనల ద్వారా ప్రచారం చేయటం, ప్రభుత్వ శాఖలకు సంబంధించిన టెండర్లు, వేలం ప్రకటనలు, నోటిఫికేషన్లు, ఉద్యోగ ప్రకటనలు జారీచేయటం. | - | 10000.00 | 10000.00 | - | - | - | - |
| 2. | ప్రకటనలు, దృశ్య ప్రచారం (ఎలక్ట్రానిక్ మీడియా) | సామాన్య ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను దూరదర్శన్, ప్రయివేటు టీ.వి. ఛానళ్ళలోను, స్వల్పకాలిక కథనాలను ఆకాశవాణి, ఎఫ్.ఎం. రేడియోల ద్వారాను ప్రచారం చేయటం. | - | 7000.00 | 7000.00 | - | - | - | - |
| 3. | ప్రకటనలు, దృశ్య ప్రచారం (ఔట్‌డోర్ మీడియా) | సామాన్య ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ప్రకటనల బోర్డులు (హోర్డింగులు), బస్సు షెల్టర్లు, బస్సులు వంటి ఔట్‌డోర్ మీడియా ద్వారా ప్రచారం చేయటం. | - | 7000.00 | 7000.00 | - | - | - | - |

(రూపాయలు లక్షలలో)

| వరుస సంఖ్య | పథకం/కార్యక్రమం | ఉద్దేశ్యం/లక్ష్యం | వ్యయం - 2017-18 | | | పరిమాణపరంగా విడుదల చేయదగు మొత్తం/ భౌతిక ఫలం | ఆశించిన ఫలితాలు | ప్రక్రియ వ్యవధి | రిమార్కులు/ నష్ట అంశం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | ఎస్టాబ్లిష్‌మెంట్ | స్కీమ్‌లు | మొత్తం | | | | |
| 4. | ఇతర వ్యయం 500/503 | పత్రికా ప్రకటనలు, ఫోటోలు, గేయ నాటక ప్రదర్శనలు, ఎగ్జిబిషన్లు, ప్రచురణల వంటి మాధ్యమాల ద్వారా ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ప్రచారం. | - | 1090.00 | 1090.00 | - | - | - | - |
| 5. | పత్రికా సమాచార సేవలు (ప్రెస్ అకాడమీ) | పత్రికా రంగంలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పేందుకు దోహదం చేయటం, ఈ రంగం అభివృద్ధికి పరిశోధన, అధ్యయనాలను పర్యవేక్షించడం. | 40.58 | 3014.00 | 3054.58 | - | - | - | - |
| 6. | చలనచిత్ర, టి.వి., నాటకరంగ | రాష్ట్రంలో చలనచిత్ర, నాటకరంగం అభివృద్ధిని ప్రోత్స హించటం. సింగిల్ విండో విధానం కింద ప్రోత్సాహకాలను మంజూరు చేయడంలో నోడల్ ఏజన్సీగా వ్యవహరించడం | - | 1009.70 | 1009.70 | - | - | - | - |
| 7. | అభివృద్ధి సంస్థ ఇన్ఫర్మేషన్ కమిషన్ | ప్రభుత్వ వ్యవహారాలలోను, ప్రభుత్వాధికారుల పనితీరులోను పారదర్శకతను ప్రోత్సహించటం, పౌరులు కోరిన ప్రభుత్వ వ్యవహారాలకు సంబంధించిన సమాచారాన్ని అందజేయటం. | 693.79 | 10.87 | 704.66 | - | - | - | - |

# 3వ అధ్యాయం

## సంస్కరణలు, నూతన విధాన చర్యలు

సమాచార శాఖ ఈక్రింద వివరించిన సంస్కరణలు, నూతన విధాన చర్యలను చేపట్టడం జరిగింది.

## స్టేట్ ఇన్ఫర్మేషన్ యూనిట్ (ఎస్ఐయు)

వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, విధాన నిర్ణయాల వివరాలు సేకరించి ప్రజలకు తెలియజేసేందుకు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయటం జరిగింది.

ఆయా శాఖలతోను, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులతోను, వార్తా పత్రికలు, టీ.వి. ఛానళ్ళతో సమన్వయం నెరపే బాధ్యతను నిర్వర్తించేందుకు సమాచార, పౌర సంబంధాల శాఖలోని అధికారులను సంధానకర్తలు (మీడియా లైజన్ ఆఫీసర్లు)గా నియమించడం జరిగింది.

## ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ సెల్

వివిధ టీ.వి. ఛానళ్ళలో వచ్చే వార్తలను గమనించి ఆయా వార్తాంశాలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తెచ్చి, అవసరమైనప్పుడు వాస్తవాలను టీ.వి. సమాచారాన్ని వేగంగా ప్రసారం చేసేందుకు వీలుగా ఈ శాఖకు ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడం జరిగింది. దీని ద్వారా వినియోగదారులు తక్షణం సమాచారం తెలుసుకొని సత్వర చర్యలు గైకొనేందుకు సన్నద్ధం కావడానికి ఉపయోగపడుతుంది.

## ఇన్ఫర్మేషన్ బ్యాంక్

ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు వార్తా పత్రికలు, పీరియాడికల్స్‌లో ప్రచురితమయ్యే ముఖ్యాంశాలతో కూడిన సమాచారాన్ని నిక్షిప్తపరిచేందుకు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయటం జరిగింది.

**కొత్త ప్రతిపాదనలు:**

- క్షేత్ర కార్యాలయాల్లోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్స్ కొరకు అధునాతన పబ్లిక్ అడ్రస్ సిస్టం కొనుగోలు.
- డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్లందరికీ అధునాతన వీడియో కెమెరాలు మరియు ఎడిట్ పరికరాలు కొనుగోలు.
- జిల్లా పబ్లిక్ రిలేషన్స్ అధికారులందరికీ అధునాతన ఫోటో కెమెరాలు కొనుగోలు.
- శాఖ అధికారులందరికీ 3G/4G టాబ్‌లెట్లు కొనుగోలు.

# 4వ అధ్యాయం

## గత కార్యనిర్వహణ సమీక్ష

| పథకం పేరు | 2015-16 సంవత్సరపు భౌతిక లక్ష్యాలు | | 2016-17 సంవత్సరపు భౌతిక లక్ష్యాలు | | 2017-18 సంవత్సరానికి ప్రతిపాదించిన లక్ష్యాలు | సూచనలు |
|---|---|---|---|---|---|---|
| | లక్ష్యాలు | సాధించిన ఫలితాలు | లక్ష్యాలు | సాధించిన ఫలితాలు | | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| ప్రకటనలు<br>1) వర్గీకృత<br>2) ప్రదర్శిత<br>3) నియతకాల సంచికలు | ప్రభుత్వ విధానాలు, పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడానికి అవసరమైన విస్తృతమైన ప్రచారమే ప్రకటనల ధ్యేయం. నిర్దేశిత లక్ష్యాలను, సంబంధిత విషయాలను అనుసరించి ప్రకటనలుంటాయి. | <br>2650<br>59<br>770 | ప్రభుత్వ విధానాలు, పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడానికి అవసరమైన విస్తృతమైన ప్రచారమే ప్రకటనల ధ్యేయం. నిర్దేశిత లక్ష్యాలను, సంబంధిత విషయాలను అనుసరించి వర్గీకృత, ప్రదర్శిత అనే రెండు విధాల ప్రకటనలుంటాయి. | <br>5678<br>128<br>323 | | - |
| ప్రదర్శనలు | జాతరలు మరియు ముఖ్యమైన పర్వదినాల వంటి సందర్భాలలో ప్రదర్శనల నిర్వహణ. | ఈ ఏడాదిలో మొత్తం 821 ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. | జాతరలు మరియు ముఖ్యమైన పర్వదినాల వంటి సందర్భాలలో ప్రదర్శనల నిర్వహణ. | ఈ ఏడాదిలో మొత్తం 847 ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. | - | - |

| పథకం పేరు | 2015-16 సంవత్సరపు భౌతిక లక్ష్యాలు | | 2016-17 సంవత్సరపు భౌతిక లక్ష్యాలు | | 2017-18 సంవత్సరానికి ప్రతిపాదించిన లక్ష్యాలు | సూచనలు |
|---|---|---|---|---|---|---|
| | లక్ష్యాలు | సాధించిన ఫలితాలు | లక్ష్యాలు | సాధించిన ఫలితాలు | | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| పత్రికా ప్రకటనలు | పత్రికా ప్రకటనలు జారీ చేయటం, ప్రత్యేక వ్యాసాలు, విజయగాథలు, పత్రికా సమావేశాలు, పాత్రికేయ పర్యటనలు | 52,000 పత్రికా ప్రకటనలు, 950 ప్రత్యేక వ్యాసాలు, 3500 విజయగాథలు జారీ చేయబడ్డాయి. 4500 పత్రికా సమావేశాలు నిర్వహించబడ్డాయి. 3800 పాత్రికేయ పర్యటనలు జరపబడ్డాయి. 200 వివరణలు జారీచేయడం జరిగింది. | పత్రికా ప్రకటనలు జారీ చేయటం, ప్రత్యేక వ్యాసాలు, విజయగాథలు, పత్రికా సమావేశాలు, పాత్రికేయ పర్యటనలు | 55,000 పత్రికా ప్రకటనలు 1050 ప్రత్యేక వ్యాసాలు 3000 విజయ గాథలు జారీ చేయబడ్డాయి. 4800 పత్రికా సమావేశాలు 3900 పాత్రికేయుల పర్యటనలు ఈ ఏడాదిలో వివిధ వార్తాపత్రికలకు 300 వివరణలు జారీ చేయడం జరిగింది. | పత్రికా ప్రకటనలు జారీ చేయటం, ప్రత్యేక వ్యాసాలు, విజయగాథలు, పత్రికా సమావేశాలు, పాత్రికేయ పర్యటనలు | - - |

| పథకం పేరు | 2015-16 సంవత్సరపు భౌతిక లక్ష్యాలు | | 2016-17 సంవత్సరపు భౌతిక లక్ష్యాలు | | 2017-18 సంవత్సరానికి ప్రతిపాదించిన లక్ష్యాలు | సూచనలు |
|---|---|---|---|---|---|---|
| | లక్ష్యాలు | సాధించిన ఫలితాలు | లక్ష్యాలు | సాధించిన ఫలితాలు | | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| మీడియా గుర్తింపు పత్రాలు (అక్రిడిటేషన్లు) | పాత్రికేయులకు మీడియా గుర్తింపు పత్రాలు (అక్రిడిటేషన్లు) జారీచేయటం. | 14,486 అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరిగింది. | పాత్రికేయులకు మీడియా గుర్తింపు పత్రాలు (అక్రిడిటేషన్లు) జారీచేయటం. | 13,087 అక్రిడిటేషన్ కార్డులు జారీ.<br><br>మరికొన్ని అక్రిడిటేషన్ కార్డుల జారీకి ప్రక్రియ కొనసాగుతుంది | -<br><br>- | -<br><br>- |
| పాత్రికేయుల సంక్షేమ నిధి | ఆర్థిక ఇబ్బందుల్లో వున్న వర్కింగ్ జర్నలిస్టులు / మరణించిన వారి కుటుంబాల సభ్యులకు ఆర్థిక సహాయం. | 5గురు పాత్రికేయులకు ఆర్థిక సహాయం 13 మంది మరణించిన పాత్రికేయుల కుటుంబ సభ్యులకు పెన్షన్ నిమిత్తం రూ. 5.73 లక్షలు మంజూరు చేయడం జరిగింది. | తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ నిధికి కార్పస్ ఫండ్ రూ. 100.00 కోట్లు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. | 86 మంది వర్కింగ్ / రిటైర్డు జర్నలిస్టులకు రూ. 78.50 లక్షలు పంపిణీ చేయడం జరిగింది. | | |

| పథకం పేరు | 2015-16 సంవత్సరపు భౌతిక లక్ష్యాలు | | 2016-17 సంవత్సరపు భౌతిక లక్ష్యాలు | | 2017-18 సంవత్సరానికి ప్రతిపాదించిన లక్ష్యాలు | సూచనలు |
|---|---|---|---|---|---|---|
| | లక్ష్యాలు | సాధించిన ఫలితాలు | లక్ష్యాలు | సాధించిన ఫలితాలు | | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| విధినిర్వహణా పాత్రికేయుల ఆరోగ్య పథకం | వార్తాపత్రికలు, టి.వి. ఛానళ్ళలో పనిచేస్తున్న పాత్రికేయులకు ఆరోగ్య బీమా | నేటివరకు 2,235 హెల్త్ కార్డుల అప్లికేషన్లను ఆమోదించడం జరిగింది. హెల్త్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. | విధినిర్వహణా పాత్రికేయుల ఆరోగ్య పథకం | జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు మొత్తం 20,363 హెల్త్ కార్డులు జారీ చేయడం జరిగింది. మరికొన్ని కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. | – | – |
| పాత్రికేయులకు సామాజిక భద్రత పథకం | | | పాత్రికేయులకు సామాజిక భద్రత పథకం | రూ. 5 లక్షల బీమా సదుపాయంతో పాత్రికేయులకు సామాజిక భద్రతా పథకం | – | – |

| పథకం పేరు | 2015-16 సంవత్సరపు భౌతిక లక్ష్యాలు | | 2016-17 సంవత్సరపు భౌతిక లక్ష్యాలు | | 2017-18 సంవత్సరానికి ప్రతిపాదించిన లక్ష్యాలు | సూచనలు |
|---|---|---|---|---|---|---|
| | లక్ష్యాలు | సాధించిన ఫలితాలు | లక్ష్యాలు | సాధించిన ఫలితాలు | | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| సమాచార హక్కు చట్టం – 2005 | ప్రభుత్వ వ్యవహారాలలోను, ప్రభుత్వాధికారుల పనితీరులోను పారదర్శకతను ప్రోత్సహించటం, పౌరులు కోరిన ప్రభుత్వ వ్యవహారాలకు సంబంధించిన సమాచారాన్ని అందజేయటం. | 96 విజ్ఞప్తులకు సంబంధించిన సమాచారాన్ని అందజేయటం జరిగింది. | ప్రభుత్వ వ్యవహారాలలోను, ప్రభుత్వాధికారుల పనితీరులోను పారదర్శకతను ప్రోత్సహించటం, పౌరులు కోరిన ప్రభుత్వ వ్యవహారాలకు సంబంధించిన సమాచారాన్ని అందజేయటం. | 95 విజ్ఞప్తులకుగాను 90 విజ్ఞప్తులకు సంబంధించిన సమాచారాన్ని అందజేయటం జరిగింది. | –. | – |
| వీడియో చిత్రీకరణ సేవలు | జాతీయ ఉత్సవాలు, ప్రముఖుల పర్యటనలను వీడియో దృశ్యాలుగా చిత్రీకరించటం. | 2,655 అంశాలను చిత్రీకరించి వివిధ టీ.వి ఛానళ్ళకు ప్రసారం కోసం పంపటం జరిగింది. | జాతీయ ఉత్సవాలు, ప్రముఖుల పర్యటనలను వీడియో దృశ్యాలుగా చిత్రీకరించటం. | 2,877 అంశాలను చిత్రీకరించి వివిధ టీ.వి ఛానెళ్ళకు ప్రసారం కోసం పంపటం జరిగింది. | జాతీయ ఉత్సవాలు, ప్రముఖుల పర్యటనలను వీడియో దృశ్యాలుగా చిత్రీకరించటం. | – |
| దూరశ్రవణ పరికరాల (పబ్లిక్ అడ్రస్ సిస్టమ్) ఏర్పాటు | జాతీయ ఉత్సవాలు, ప్రముఖుల పర్యటనల సందర్భాలలో దూరశ్రవణ పరికరాల (పబ్లిక్ అడ్రస్ సిస్టమ్) ఏర్పాటు | రాష్ట్ర రాజధానిలోను, జిల్లాలలోను 1,619 సందర్భాలలో దూర శ్రవణ పరికరాల (పబ్లిక్ అడ్రస్ సిస్టమ్) ఏర్పాటు చేయటం జరిగింది. | జాతీయ ఉత్సవాలు, ప్రముఖుల పర్యటనల సందర్భాలలో దూరశ్రవణ పరికరాల (పబ్లిక్ అడ్రస్ సిస్టమ్) ఏర్పాటు | రాష్ట్ర రాజధాని లోను, జిల్లాలోను 1,660 సందర్భాలలో దూర శ్రవణ పరికరాల (పబ్లిక్ అడ్రస్ సిస్టమ్) ఏర్పాటు చేయటం జరిగింది. | జాతీయ ఉత్సవాలు, ప్రముఖుల పర్యటనల సందర్భాలలో దూరశ్రవణ పరికరాల(పబ్లిక్ అడ్రస్ సిస్టమ్) ఏర్పాటు | – |

| పథకం పేరు | 2015-16 సంవత్సరపు భౌతిక లక్ష్యాలు | | 2016-17 సంవత్సరపు భౌతిక లక్ష్యాలు | | 2017-18 సంవత్సరానికి ప్రతిపాదించిన లక్ష్యాలు | సూచనలు |
|---|---|---|---|---|---|---|
| | లక్ష్యాలు | సాధించిన ఫలితాలు | లక్ష్యాలు | సాధించిన ఫలితాలు | | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| సామాజిక టీ.వి. సెట్ల నిర్వహణ | రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో పనిచేస్తున్న సామాజిక టి.వి. సెట్ల నిర్వహణ, మరమ్మతులు | ఎస్.సి., ఎస్.టి. కాలనీలలో, గ్రామ పంచాయతీలలో 700 మరియు ఇతర సంస్థలలో 25 టీ.వి. సెట్లు నిర్వహణ, మరమ్మతులు చేయబడుతున్నవి. | రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో పనిచేస్తున్న సామాజిక టి.వి. సెట్ల నిర్వహణ, మరమ్మతులు | ఎస్.సి., ఎస్.టి. కాలనీలలో, గ్రామ పంచాయతీలలో 700 మరియు ఇతర సంస్థలలో 25 టీ.వి. సెట్లు నిర్వహణ, మరమ్మతులు చేయబడుతున్నవి. | | |
| ఫోటో సేవలు | గౌరవనీయ ముఖ్యమంత్రి, మంత్రుల దైనందిన సభలు, కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ శాఖల ముఖ్యమైన కార్యక్రమాలు, జాతీయ ఉత్సవాలు, ప్రముఖుల పర్యటనల సందర్భాలలో ఫోటోలు తీసి పత్రికలకు పంపటం, తదుపరి వినియోగం కోసం భద్రపరచటం. | 7,372 కార్యక్రమాలను చిత్రీకరించి పత్రికలకు సరఫరా చేయటం జరిగింది. | గౌరవనీయ ముఖ్యమంత్రి మంత్రుల దైనందిన సభలు, కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ శాఖల ముఖ్యమైన కార్యక్రమాలు, జాతీయ ఉత్సవాలు, ప్రముఖుల పర్యటనల సందర్భాలలో ఫోటోలు తీసి పత్రికలకు పంపటం, తదుపరి వినియోగం కోసం భద్రపరచటం. | 8,150 కార్యక్రమాల ఫోటోలు చిత్రీకరించి మీడియా కవరేజి కొరకు పంపడం జరిగింది | | |

| పథకం పేరు | 2015-16 సంవత్సరపు భౌతిక లక్ష్యాలు | | 2016-17 సంవత్సరపు భౌతిక లక్ష్యాలు | | 2017-18 సంవత్సరానికి ప్రతిపాదించిన లక్ష్యాలు | సూచనలు |
|---|---|---|---|---|---|---|
| | లక్ష్యాలు | సాధించిన ఫలితాలు | లక్ష్యాలు | సాధించిన ఫలితాలు | | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| తెలంగాణ మాసపత్రిక | 2014 అక్టోబర్ నెల నుంచి తెలంగాణ మాస పత్రిక తెలుగులోను, 2015 జూలై నుంచి ఉర్దూలోను ప్రచురించడం జరుగుతోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, విజయగాథలు, ప్రభుత్వం నిర్వహిస్తున్న ముఖ్యమైన కార్యక్రమాలు, సమావేశాలను గురించిన వ్యాసాలు తెలుగు, ఉర్దూ భాషలలో మాస పత్రికగా ప్రచురించి నామమాత్రపు ధరకు విక్రయించటం, రచయితలకు, పాత్రికేయు లకు, జిల్లా గ్రంథాలయాలకు, గ్రామ పంచాయతీలకు ఉచితంగా పంపిణీ చేయటం. | 'తెలంగాణ' తెలుగు మాసపత్రిక 10,000 ప్రతులను, ఉర్దూ మాస పత్రిక 5,000 ముద్రించి రాష్ట్ర మంతటా పంపిణీ చేయడం జరుగుతున్నది. | 2014 అక్టోబర్ నెల నుంచి తెలంగాణ మాస పత్రిక తెలుగులోను, 2015 జూలై నుంచి ఉర్దూలోను ప్రచురించడం జరుగు తోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, విజయ గాథలు, ప్రభుత్వం నిర్వహిస్తున్న ముఖ్యమైన కార్యక్రమాలు, సమావేశాలను గురించిన వ్యాసాలు తెలుగు, ఉర్దూ భాషలలో మాస పత్రికగా ప్రచురించి నామమాత్రపు ధరకు విక్రయించటం, రచయితలకు, పాత్రికేయు లకు, జిల్లా గ్రంథాలయాలకు, గ్రామ పంచాయతీలకు ఉచితంగా పంపిణీ చేయటం. | తెలంగాణ మాసపత్రిక తెలుగులో 1,24,000 కాపీలు, ఉర్దూలో 50,000 కాపీలు ముద్రించి రాష్ట్రం అంతటా పంపిణీ చేయడం జరిగింది. | 'తెలంగాణ' మాసపత్రిక ప్రతుల సంఖ్యను పెంచి అందరికీ అందుబాటులోకి తేవటం. | - |

# 5వ అధ్యాయం

## ఆర్థిక సమీక్ష

(రూపాయలు లక్షలలో)

| వ. సం. | పద్దు | అకౌంట్లు 2015-16 | బడ్జెట్ అంచనాలు 2016-17 | సవరించిన అంచనాలు 2016-17 | బడ్జెట్ అంచనాలు 2017-18 |
|---|---|---|---|---|---|
| 1. | చలనచిత్రాలు | 1066.28 | 1150.60 | 1150.60 | 1009.70 |
| 2. | మార్గదర్శనం - పరిపాలన | 3244.15 | 4117.99 | 3117.99 | 3332.46 |
| 3. | మాస్ కమ్యూనికేషన్‌లో పరిశోధన, శిక్షణ | 1040.35 | 1000.00 | 1000.00 | 1120.00 |
| 4. | పత్రికా ప్రకటనలు, దృశ్య ప్రచారం | 16809.46 | 24139.91 | 24139.91 | 25053.78 |
| 5. | పత్రికా సమాచార సర్వీసులు (ప్రెస్ అకాడమీ) | 2065.17 | 10049.39 | 49.39 | 3054.58 |
| 6. | ఇన్ఫర్మేషన్ కమిషన్ (ఆర్టీఐ) | 704.97 | 793.27 | 793.27 | 704.66 |
| | **మొత్తం** | **24930.38** | **41251.16** | **30251.16** | **34275.18** |

# 6వ అధ్యాయం

### పరిపాలనా నియంత్రణలోని చట్టబద్ధ, స్వయం ప్రతిపత్తి గల సంస్థల నిర్వహణ సమీక్ష

## 1) రాష్ట్ర చలనచిత్ర, టీ.వి., నాటకరంగ అభివృద్ధి సంస్థ

రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ, టీ.వి. మరియు నాటకరంగాలు అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహించడం కోసం తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర, టీ.వి. మరియు రంగస్థల అభివృద్ధి సంస్థను నోడల్ ఏజన్సీగా నియమించడం జరిగింది.

### డ్యాక్యుమెంటరీలు మరియు వార్తా చిత్రాల నిర్మాణం

ఈ సంస్థ ప్రభుత్వం తరఫున వీడియోలకు అనువైన రీతులలో లఘు చిత్రాలు, వార్తా చిత్రాలను నిర్మిస్తోంది. అభివృద్ధి కార్యక్రమాలపై చిత్రాలకు ఈ సంస్థ "నో అబ్జెక్షన్ సర్టిఫికెట్" జారీ చేసిన దరిమిలా సినిమా హాళ్ళలో ప్రదర్శించడం జరుగుతున్నది.

ఈ సంస్థ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై డాక్యుమెంటరీ, వీడియో, లఘు చిత్రాలను నిర్మించేందుకు ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి నిధులు సేకరించేందుకు ఈ సంస్థ చర్యలు తీసుకున్నది.

ప్రభుత్వం అమలుపరుస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధిచి ఈ కార్పోరేషన్ 2016 - 17 సంవత్సరంలో 15 డాక్యుమెంటరీ చిత్రాలు నిర్మించింది. వీటిలో (1) అంకాపూర్ గ్రామజ్యోతి, (2) షీ టీమ్స్, (3) ముల్కనూర్ గ్రామజ్యోతి, (4) కల్యాణ లక్ష్మి, (5) జయజయహే తెలంగాణ, (6) షాదీ ముబారక్, (7) హోషియార్-ఊర్దూ (కార్బైడ్‌ను ఉపయోగించి పండ్లను కృత్రిమంగా పండించడం), (8) అద్వితీయం (రాష్ట్ర అవతరణ ద్వితీయ వార్షికోత్సవ), (9) హరిత హారం (రెండు), (10) ఇఫ్తార్ విందు, (11) కృష్ణా పుష్కరాలు (రెండు), (12) బతుకమ్మ పండుగ మరియు (13) వేములవాడ రాజన్న (మహాశివరాత్రి).

ప్రభుత్వం అమలుపరుస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి 2017-18 సంవత్సరంలో 36 డాక్యుమెంటరీ చిత్రాలను నిర్మించాలని కార్పోరేషన్ ప్రతిపాదించింది.

### వీడియో చిత్రాలు, క్వికీస్ నిర్మాణం

ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను ప్రజా ప్రయోజనార్థం ప్రచారం చేయడానికి ఈ సంస్థ 2016-17లో 16 టివీ స్పాట్స్ నిర్మించింది.

వివిధ ఛానళ్ళలో ప్రజా ప్రయోజనార్థం ప్రసారం చేయుటకు సమాచార శాఖకు ఇవ్వడం జరుగుతుంది. 2017-18లో 20 నుంచి 30 నిమిషాల నిడివిగల 12 వీడియో ఫిల్ములు, 24 టీవీ స్పాట్స్ నిర్మించాలని కార్పోరేషన్ ప్రతిపాదిస్తోంది.

**ముందుగా రికార్డు చేసిన ఆడియో క్యాసెట్లు, సిడిల తయారీ మరియు సరఫరా**

2016-17లో కార్పోరేషన్ కృష్ణా పుష్కరాలపై ఏడు (7) ఆడియో పాటలు, ఐదు వేల ఆడియో సీడిలు రూపొందించి పంపిణి చేయడం జరిగింది.

2017-18 ఆర్థిక సంవత్సరంలో 20 ఆడియో పాటల చిత్రీకరణ రూపొందించడానికి ప్రతిపాదించడమైనది.

**కథా చిత్రాలకు రాయితీ**

రాష్ట్రంలోని తెలుగు చలనచిత్ర నిర్మాతలను ప్రోత్సహించడంలో భాగంగా ప్రభుత్వం నగదు రాయితీ, వినోదపు పన్నులో రాయితీ కల్పిస్తున్నది.

కార్పోరేషన్‌లో నమోదుచేసుకుని రాష్ట్రంలో నిర్మించి విడుదల చేసే కథా చిత్రాలు, పిల్లల చిత్రాలకు కూడా కార్పోరేషన్ ప్రోత్సాహం అందిస్తుంది. ఈ చిత్రాలకు సబ్సిడి ఇచ్చేందుకు అవలంబించాల్సిన ఆదేశికసూత్రాలను రూపొందించడానికి అవసరమైన నియమనిబంధనల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

**ఉపకార వేతనాలు మరియు ఆర్థిక సహాయం**

ఫిలిం అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, పూణే మరియు చెన్నైలలో చలనచిత్ర నిర్మాణానికి సంబంధించిన కోర్సును అభ్యసిస్తున్న మన రాష్ట్రానికి చెందిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ. 10,000 ఉపకార వేతనాలను అందిస్తున్నది.

2016-17 సంవత్సరంలో పూనేలో చదువుతున్న ముగ్గురు (3) విద్యార్థులకు స్కాలర్ షిప్ మంజూరు చేయడం జరిగింది.

**సినిమా అవార్డులు**

2-6-2104 నుంచి 31-12-2015 మధ్య కాలంలో నిర్మించి సెన్సార్‌బోర్డు నుండి సర్టిఫికెట్ పొందిన ఉత్తమ తెలుగు చలన చిత్రాలకు 'తెలంగాణ రాష్ట్ర ఫిలిం అవార్డులు' అందించాలని

ప్రభుత్వం ప్రతిపాదించింది. కార్పోరేషన్ ఇటీవల ఎంట్రీలు కూడా స్వీకరించిందిం. ఈ అవార్డులకు చిత్రాలను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం ఒక కమిటీని నియమిస్తుంది.

**నాటక సమాజాలకు ఆర్థిక సహాయం**

నాటక సమాజాలను ప్రోత్సహించేందుకు 2016-17 సంవత్సరంలో ఒక్కో నాటక సమాజానికి రూ.25,000ల వంతున 31 నాటక సమాజాలకు రూ.7,75,000లను కార్పోరేషన్ మంజూరు చేసింది.

**చిత్ర పరిశ్రమ అభివృద్ధి**

హైదరాబాద్‌లో ఇండీవుడ్ ఫిలిం కార్నివాల్ నిర్వహించేందుకు 2016-17లో ప్రభుత్వం ఒక కోటి (1.00) రూ॥లు మంజూరు చేసి విడుదల చేసింది. ఈ వేడుకలలో వివిధ దేశాలకు చెందిన సాంకేతిక నిపుణులు, కళాకారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ఈ క్రింది ప్రతిపాదనలు చేసింది.

- టికెట్ల విక్రయంలో పాదర్శకత కోసం అన్ని సినిమా హాళ్లలో ఆన్‌లైన్ టికెట్ విక్రయ విధానాన్ని ప్రవేశపెట్టడం.
- చిత్ర నిర్మాతలు ఆన్‌లైన్ ద్వారా సులభంగా, త్వరితంగా అనుమతులు పొందేందుకు వీలుగా సింగిల్ విండో షూటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం.
- రాష్ట్రంలో తక్కువ బడ్జెట్‌తో చిత్రాలు నిర్మించే చిన్న నిర్మాతల ప్రయోజనార్థం 5వ ప్రదర్శన ప్రవేశ పెట్టడం.
- తక్కువ బడ్జెట్ సినిమాలకు స్క్రీన్‌లను 35 నుంచి 100కి పెంచడం.
- సినిమా హాళ్లకు 5 సంవత్సరాలపాటు బి ఫాం లైసెన్సు జారీకి నో అబ్జక్షన్ సర్టిఫికెట్
- జిల్లా ప్రధాన కేంద్రాలలో బస్టాండ్‌లను, రైల్వే స్టేషన్‌లకు సమీపంలో 200 నుంచి 300 సీట్ల సామర్థ్యంగల మినీ కల్చరల్ సెంటర్లను నిర్మించడం.
- చిత్రరంగానికి చెందిన మొత్తం 24 విభాగాలతో, అంతర్జాతీయ ప్రమాణాలతో హైదరాబాద్‌లో ఒక ఫిలిం ఇనిస్టిట్యూట్ నెలకొల్పడం.
- సినిమా వర్కర్లకు అవసరమైన సదుపాయాలు కల్పించడం.

## తెలంగాణ ప్రెస్ అకాడమీ

తెలంగాణ రాష్ట్రం అవతరించిన 2014 జూన్ 2 నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ అమలులోకి వచ్చింది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ గవర్నర్ ఉత్తర్వుల ప్రకారం తెలంగాణకు సంక్రమించింది.

### జర్నలిస్టులకు శిక్షణా తరగతులు

ప్రెస్ అకాడమీ కార్యకలాపాల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 66.33 లక్షలు విడుదల చేసింది. రాష్ట్రంలోని 31 జిల్లాలలో జర్నలిస్టులకు శిక్షణా తరగతులు నిర్ణయించాలని ప్రెస్ అకాడమీ ప్రణాళికలు రూపొందిస్తుంది. తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రాధాన్యత నిస్తూ కొత్త సెలబస్‌ను రూపొందించేందుకు ప్రెస్ అకాడమీ ప్రయత్నిస్తోంది. ఈ శిక్షణా తరగతులు 2017 ఏప్రిల్ నెల నుంచి ప్రారంభమవుతాయి.

జర్నలిస్టులు తమ వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు అన్ని జిల్లాల్లో రెండు లేదా మూడు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ప్రస్తుతం గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల కోసం రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల సహకారంతో ప్రెస్ అకాడమీ శిక్షణా తరగతులు నిర్వహిస్తోంది. ఇదే అకాడమీ బైలా ప్రకారం జర్నలిస్టుల సంఘాలతో కలిసి శిక్షణా తరగతులు నిర్వహించాలని యోచిస్తోంది.

హైదరాబాద్, జిల్లా ప్రధాన కేంద్రాలలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలోని ఫొటో గ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల కోసం ఆదివారాలలో మాత్రమే మూడు నెలల పాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనుంది. జవహర్‌లాల్ నెహ్రూ అర్కిటెక్షర్ మరియు ఫైన్ ఆర్ట్స్ కళాశాలతో కలిసి ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తారు.

వృత్తి పరంగా నైపుణ్యం మెరుగుపరుచుకోవడానికి అధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల వినియోగానికి వీలుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ప్రత్యేకంగా ఆరు శిక్షణా కార్యక్రమాలను ప్రెస్ అకాడమీ నిర్వహించనుంది.

వర్కింగ్ జర్నలిస్టులు రెండు సంవత్సరాల ఎంసిజె కోర్సుల్లో చేరేందుకు వీలుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంతో ప్రెస్ అకాడమీ ఒక అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. దీని ప్రకారం 25 శాతం ఫీజు రాయితీని ప్రెస్ అకాడమీ భరిస్తుంది.

## జర్నలిస్టుల సంక్షేమ నిధి

జర్నలిస్టుల సంక్షేమ నిధి నిమిత్తం 2014 - 15 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రెస్ అకాడమీకి కార్పస్ ఫండ్‌గా రూ. 10.00 కోట్లు విడుదల చేసింది. అలాగే 2015-16లో రూ. 10.00 కోట్లు, 2016-17లో 10.00కోట్లు మంజూరు చేసింది. ఈ మొత్తాన్ని జాతీయ బ్యాంకులో డిపాజిట్ చేసి దానిపై వచ్చే వడ్డీ మొత్తాన్ని జర్నలిస్టుల సంక్షేమానికి వినియోగించడం జరుగుతోంది.

తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆధ్వర్యంలోని కమిటీ ఒకటి జర్నలిస్టులకు సంక్షేమ నిధులు అందించే ప్రక్రియను పర్యవేక్షిస్తుంది. జర్నలిస్టుల సంక్షేమ నిధి కోసం 2017-18 ఆర్థిక సంవత్సరానికి 30.00 కోట్లు ప్రతిపాదించడం జరిగింది.

మరణించిన జర్నలిస్టు కుటుంబానికి రూ. 1,00,000 లు, అనారోగ్యం, ప్రమాదాల కారణంగా విధులు నిర్వర్తించలేని స్థితిలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు రూ.50,000ల వంతున ఆర్థిక సహాయం అందించడం జరుగుతోంది. మరణించిన జర్నలిస్టు భార్య లేదా తల్లి తండ్రికి నెలకి రూ.3,000ల వంతున 5 సంవత్సరాల పాటు పెన్షన్ అందించడం జరుగుతుంది. పదవ తరగతి వరకు ఇద్దరు పిల్లలకు నెలకు రూ.1,000ల వంతున ట్యూషన్ ఫీజు అందజేయబడుతుంది.

జాతీయ బ్యాంకులో డిపాజిట్ చేసిన కార్పస్ ఫండ్ పై వచ్చే వడ్డీ మొత్తంతో ఈ చెల్లింపులు జరుపుతున్నారు. ఇప్పటి వరకు 86 మంది జర్నలిస్టులకు సంబంధించి 78.50 లక్షలు పంపిణీ చేయడం జరిగింది. 2016 - 17లో మరణించిన 71 మంది జర్నలిస్టు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 1.00 లక్ష చొప్పున రూ. 71.00 లక్షలు మరియు అనారోగ్య ఇతర కారణాల వల్ల విధులు నిర్వర్తించలేని 15 మంది జర్నలిస్టులకు ఒక్కొక్కరికి రూ.50,000ల చొప్పున రూ. 7.50 లక్షలు పంపిణీ చేయడం జరిగింది.

**కల్వకుంట్ల చంద్రశేఖరరావు**

**ముఖ్యమంత్రి**

**తెలంగాణ ప్రభుత్వం**

**హైదరాబాద్**